


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 49 | ఆదివారం 19 జూలై, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీల పై ఉక్కుపాదం..

## కఠిన చట్టానికి సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్

జులై 18 వార్త సాక్ష్యం

తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.



2

ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా భోగాపురం

## ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం



2

జులై 18 వార్త సాక్ష్యం

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. విశాఖపట్నం సమీపంలోని భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో గత కొంతకాలంగా ప్రారంభోత్సవ తేదీపై నెలకొన్న ఊహాగానాలకు తెరపడింది. శనివారం సాయంత్రం విమానాశ్రయ నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, ఈ కీలక ప్రకటన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## చరిత్ర సృష్టించిన విక్రమ్-1..

## స్కైరూట్ బృందాన్ని ప్రశంసించిన ప్రధాని

జులై 18 వార్త సాక్ష్యం

భారత తొలి ప్రైవేటు అంతరిక్ష ప్రయోగం 'విక్రమ్-1' విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రయోగం విజయవంతమైన వెంటనే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ బృందంతో ఫోన్‌లో మాట్లాడి,వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు మోదీ. ఈ ప్రయోగాన్ని తాను ప్రత్యక్షంగా వీక్షించినట్టు చెప్పిన ఆయన..




2

## 'బుల్లెట్ ట్రైన్'పై లడాయి.. భారత్ పై జపాన్

## మాజీ మంత్రి సంచలన ఆరోపణలు!

- భారత అధికారుల వల్లే బుల్లెట్ ట్రైన్ ఆలస్యమన్న హిడెకి మాకిహారా
- జపాన్ మాజీ మంత్రి ఆరోపణలను ఖండించిన భారత విదేశాంగ శాఖ
- సిగ్నలింగ్ వ్యవస్థపై కాంగ్రెస్ విమర్శలను కొట్టిపారేసిన కేంద్రం
- సరికొత్త ఈ10 సిరీస్ రైళ్లు 2030 తర్వాతే రానున్నట్లు వెల్లడి
- 2027 ఆగస్టు 15 నాటికి తొలి విడత బుల్లెట్ రైలు ప్రారంభం!



2

## ఆశ్రమంలో గంజాయి సాగు.. ములుగు జిల్లాలో సాధువు అరెస్ట్

## కాశీకి చెందిన సాధువు శ్రీరామ్ గిరిని అరెస్ట్ చేసిన పోలీసులు

- ములుగు జిల్లా ఆశ్రమంలో గంజాయి సాగు గుట్టురట్టు
- ఆధ్యాత్మిక కార్యక్రమాల ముసుగులో అక్రమ పెంపకం

జులై 18 వార్త సాక్ష్యం

ఆధ్యాత్మిక కేంద్రం ముసుగులో గంజాయి సాగు చేస్తున్న ఒక సాధువును తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. ములుగు జిల్లా తాండూరు మండలంలోని ఒక ఆశ్రమంలో ఈ ఘటన వెలుగుచూసింది. కాశీకి చెందిన శ్రీరామ్ గిరి అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.



2

## 'ఇప్పటి వరకు ఒక లెక్క..

## ఇక నుంచి మరో లెక్క'..



2

- ఉద్యోగాల పై కాంగ్రెస్‌ను నిలదీసిన కేటీఆర్
- 70 వేల ఉద్యోగాల పై బహిరంగ సవాల్
- నోటిఫికేషన్లు కాదు.. లూటిఫికేషన్ జరుగుతోందని విమర్శ
- హామీలు నెరవేర్చకపోతే యువతే తీర్పు చెబుతుందన్న వ్యాఖ్య
- యువ సంగ్రామ సదస్సులో మాట్లాడిన కేటీఆర్

## మహిళను వివస్త్రను చేసి దాడికి పాల్పడిన

## ఘటన మానవత్వానికే మచ్చ



2

జులై 18 వార్త సాక్ష్యం

గుంటూరులో ఒక మహిళను వివస్త్రను చేసి, టీడీపీ నాయకుడు దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ అని, రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణ ఎంత ఘోరంగా విఫలమైందో చెప్పడానికి ఇది నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ దారుణానికి చంద్రబాబు ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని ఆయన విమర్శించారు. ఈ ఘటన బుధవారమే జరిగినా, మూడు రోజులపాటు దానిని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని, చివరకు ఆ వీడియోలు సోషల్ మీడియాలో బయటకు వచ్చి

## ఆశ్రమంలో గంజాయి సాగు.. ములుగు జిల్లాలో సాధువు అరెస్ట్

ఆధ్యాత్మిక కేంద్రం ముసుగులో గంజాయి సాగు చేస్తున్న ఒక సాధువును తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. ములుగు జిల్లా తాండూరు మండలంలోని ఒక ఆశ్రమంలో ఈ ఘటన వెలుగుచూసింది. కాశీకి చెందిన శ్రీరామ్ గిరి అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు గోవిందరావుపేటలోని ఆశ్రమంపై మెరుపు దాడి చేశారు. ఆశ్రమ ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా, అక్రమంగా సాగు చేస్తున్న 36 గంజాయి మొక్కలు బయటపడ్డాయి. వాటిని వేర్లు సహా స్వాధీనం చేసుకున్న పోలీసులు, అక్కడే లభించిన కొంత ఎండిన గంజాయిని కూడా సీజ్ చేశారు. నమూనాలను తదుపరి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. నిందితుడైన శ్రీరామ్ గిరి తన సోదరితో కలిసి ఈ ఆశ్రమం లో నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరుతో స్థానికులను నమ్మిస్తూ, చాటుగా గంజాయి సాగు చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితుడిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేసినట్లు అధికారులు వివరించారు.

## ఖాకీల 'మనస్సు చలించింది'

జగిత్యాల పట్టణంలో నిత్యం పోలీసులు సోదాలు నిర్వహి స్తున్న క్రమంలో కొన్నిరోజులుగా కొత్తబస్టాండ్, పాతబస్టాండ్, రైతుబజార్, బీట్‌లోని వ్యవ సాయ మార్కెట్, అంగడిబజార్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌తోపాటు పలు ఆలయాల ప్రాంగణాల్లో రాత్రిసమయంలో పోలీసులు కొంతమంది యాచకులను గుర్తించారు. చింపిరి జుట్టు, మాసినబట్టలతో ఉన్న వారిని సోదాల సమయంలో పోలీసులు వివరాలు అడుగుతుంటే ప్రతిసారి ఏదో చెబుతుండేవారు. దీంతో జగిత్యాల పట్టణ పోలీసులు వారికి మంచి జీవితాన్ని ఇవ్వాలని సంకల్పించారు. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచనలు, డీఎస్పీ పురు షోత్తంరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు జగిత్యాల పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ఉన్న 15మందిని గుర్తించి పట్టణంలోని చింతకుంటచెరువు ప్రాంగణానికి తీసుకెళ్లారు. అక్కడ కూడా ఒక్కొక్క వివరాలు సేకరించి వారి కుటుంబసభ్యులకు అప్పగించాలని విచా రించారు. కానీ వారి నుంచి సరైన సమాధానాలు రాలేదు. దీంతో పోలీసులు క్షురకులను పిలిపించి పెరిగిన జుట్టు, గడ్డం తీయించి స్నానాలు చేయించారు. అలాగే వారికి కొత్త బట్టలు అందించి అల్పాహారం అందించి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. వైద్యపరీక్షల్లో 15మందిలో 13 మందిని మానసికరోగులుగా, ఇద్దరు యాచకులుగా గుర్తించారు. 13 మందిని మానసికరోగులను జగిత్యాలకోర్టులో హాజరు పరిచి అనంతరం ప్రత్యేకవాహనంలో హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ప్రధాన మానసికరోగుల ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో పట్టణఎస్‌ఐ సుప్రియ, ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేశం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ అంతరిక్ష కలలకు చిరునామాగా తెలంగాణ

భారత్ తొలి ప్రైవేట్ అంతరిక్ష ప్రయోగం 'విక్రమ్-1' విజయవంతంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. 'హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్' అంటూ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారత్ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1' విజయవంతమైన ప్రయోగమన్నారు. శ్రీహరికోట నుంచి విక్రమ్-1 నింగిలోకి దూసుకెళ్లిందని, హైదరాబాద్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ ఘన విజయం సాధించిందని తెలిపారు. భారత అంతరిక్ష రంగం మరో చారిత్రక మైలురాయిని చేరుకుందన్నారు. దేశ అంతరిక్ష కలలకు చిరునామాగా తెలంగాణ నిలిచిందని సీఎం అన్నారు. హైదరాబాద్ ఇన్నోవేషన్ శక్తికి ప్రపంచ వేదికపై గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా స్కైరూట్ బృందానికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. విక్రమ్-1.. ప్రైవేట్ స్పేస్ రంగంలో భారత్ సత్తా చాటిందని కొనియాడారు. భవిష్యత్తు అంతరిక్ష ప్రయాణాలకు తెలంగాణ నుంచి బలమైన అడుగు పడిందని ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

## ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని పర్యాటకం, పోర్టులు, జాతీయ రహదారులు, పారిశ్రామిక ప్రగతితో కలిసి ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రను 'అన్‌స్టాపబుల్' శక్తిగా మారుస్తుందని ఆయన పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం వద్ద, విశాఖ నగరానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి-16కు సమీపంలో సుమారు 2,200 ఎకరాల విస్తీర్ణంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు. ప్రఖ్యాత మౌలిక సదుపాయాల సంస్థ జీఎంఆర్ గ్రూప్‌కు చెందిన 'జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ' ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. తొలి దశలో భాగంగా రూ. 4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టును నిర్మించారు. మొదటి దశలో ఏటా 63 లక్షల (6.3 మిలియన్ల) మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యంతో టెర్మినల్ భవనాన్ని తీర్చిదిద్దారు. భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రెండో దశలో 1.2 కోట్లు, మూడో దశలో 1.8కోట్ల మందికి విస్తరించేలా మాస్టర్ ప్లాన్ రూపొందిం చారు. ఈ ప్రాజెక్టు పలు ప్రభుత్వాల హయాంలో పురోగతి సాధించింది. 2019 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2024 సెప్టెంబర్‌లో ఈ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం'గా నామకరణం చేశారు.

## తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీల పై ఉక్కుపాదం.. కఠిన చట్టానికి సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర్' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది.

## చరిత్ర సృష్టించిన విక్రమ్-1.. స్కైరూట్ బృందాన్ని ప్రశంసించిన ప్రధాని

ఈ ప్రయోగాన్ని తాను ప్రత్యక్షంగా వీక్షించినట్టు చెప్పిన ఆయన.. ఈ ఘనత దేశానికి గొప్ప విజయమని అభివర్ణించారు. భారత అంతరిక్ష ప్రయాణంలో ఇదో కీలక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. 'ప్రయోగాన్ని నేను ప్రత్యక్షంగా వీక్షించాను. దీని వెనుక ఎందరో యువ ఇంజినీర్ల శ్రమ దాగుంది. మొత్తం బృందానికి నా హృదయపూర్వక అభినందనలు. ఇది ఆరంభం మాత్రమే. ఈ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి' అని స్కైరూట్ టీమ్‌ను ప్రోత్సహిం చారు మోదీ. ఈ సందర్భంగా స్కైరూట్ ఏరోస్పేస్ శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం త్వరలో తనను కలవాలని ఫోన్ ద్వారా ఆహ్వానించారు. అంతరిక్ష రంగంలో భారత్ స్వావలంబన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఈ ప్రయోగం ప్రపంచానికి చాటిచెప్పిందని మోదీ అభిప్రాయపడ్డారు. 'అంతరిక్ష రంగంలోనూ భారత్ ఆత్మనిర్భర్‌గా ఎదగగలదని మీరు ప్రపంచానికి నిరూపించారు' అని ప్రధాని కొనియాడారు. 'విక్రమ్-1'లో తన 'వందేమాతరం' సందేశంతో కూడిన కార్డును కూడా పంపించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన శుభాకాంక్షలు సహా ఆ సందేశం కూడా అంతరిక్షంలోకి చేరడం గర్వకారణమన్నారు.'ఈ ప్రయోగం ద్వారా 'వందేమాతరం' సందేశం మరింత ఉన్నత స్థాయికి చేరి అంతరిక్షంలోనూ మార్మోగింది' అని మోదీ వ్యాఖ్యానించారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు 'మిషన్ ఆగమన్' పేరిట చేపట్టిన 'విక్రమ్-1' రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. నిర్ణీత సమయం కంటే 35 నిమిషాలు ఆలస్యంగా ప్రయోగం చేపట్టినప్పటికీ.. అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేయడంతో భారత ప్రైవేటు అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఈ తొలి కక్ష్య ప్రయోగంలో గ్రహా స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థల సాంకేతిక పేలోడ్‌లు సహా స్కైరూట్ రూపొందించిన స్కోప్ ప్లాట్‌ఫామ్‌నూ పరీక్షించారు. అలాగే 'కాస్మిక్ బ్లూమ్' పేరిట ల్యాబ్‌లో తయారైన వజ్రం, భారత శాస్త్రవేత్తలకు అంకితమైన సూక్ష్మ కళాఖండం, రాకెట్ నిర్మాణంలో పాల్గొన్న ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల సంతకాలతో కూడిన ప్రత్యేక పేలోడ్‌లనూ కక్ష్యలోకి పంపారు.

## 'బుల్లెట్ ట్రైన్' పై లడాయి.. భారత్ పై జపాన్ మాజీ మంత్రి సంచలన ఆరోపణలు!

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సాగుతున్న ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు చుట్టూ అంతర్జాతీయంగా ఒక కొత్త వివాదం రేగింది. ఈ ప్రాజెక్టు ఆలస్యం కావడానికి భారత ప్రభుత్వ అధికారుల అనాలోచిత నిర్ణయాలు, పట్టువిడుపులు లేని వైఖరే కారణమంటూ జపాన్ న్యాయశాఖ మాజీ మంత్రి హిడెకి మాకిహారా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. అయితే, భారత విదేశాంగ శాఖ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ప్రాజెక్టు పనులు చాలా వేగంగా, పక్కాగా సాగుతున్నాయని స్పష్టం చేసింది.

**ఇండియా వైపు అధికారులదే తప్పు: జపాన్ మాజీ మంత్రి**

జపాన్‌కు చెందిన సీనియర్ రైల్వే ఇంజనీర్ ఇసావో సుజిమురా రాసిన ఒక వ్యాసాన్ని ప్రస్తావిస్తూ "భారతదేశంలో షింకాన్సెన్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టు చర్చల్లో నేను కూడా పాలుపంచుకున్నాను. అంతర్జాతీయ సమావేశాల్లో భారత అధికారుల మొండితనం స్పష్టంగా కనిపించేది. వారు ఇచ్చిన మాట అస్సలు నిలబెట్టుకోరు, వెంటనే మాట మారుస్తారు. తమ స్వప్రయోజనాల కోసమే చివరివరకు పట్టుబడతారు. ఈ ప్రాజెక్టు ఆలస్యమవడానికి నూటికి నూరు శాతం భారత అధికారులదే బాధ్యత" అని మాకిహారా ఆరోపించారు. జపాన్ ప్రధానమంత్రి సనాయ్ తకైచి 2026 జులైలో జరిపిన భారత్ పర్యటన కూడా ఈ విషయంలో పెద్దగా పురోగతి సాధించలేకపోయిందని ఆయన పేర్కొన్నారు. జపాన్ నేత చేసిన ఈ ఆరోపణలను అస్త్రంగా చేసుకుని కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అత్యంత కీలకమైన సిగ్నలింగ్ వ్యవస్థ నుంచి జపాన్‌ను భారత్ తప్పించిందని ఆయన ఆరోపించారు. ఈ వివాదంపై విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ.. ఆ ఆరోపణలు కేవలం ఒక వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, క్షేత్రస్థాయి వాస్తవాలతో దానికి ఎలాంటి సంబంధం లేదని కొట్టిపారేశారు. సిగ్నలింగ్ పరికరాల కోసం అంతర్జాతీయ నిబంధనల ప్రకారమే ఆర్డర్లు ఇచ్చామని, ఈ విషయంలో జపాన్ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని స్పష్టం చేశారు.

**2027 లోనే బుల్లెట్ రైలు ప్రారంభం**

జపాన్ ప్రభుత్వ ఆర్థిక సాయంతో (జైకా రుణాలతో), వారి సాంకేతికతతోనే 508 కిలోమీటర్ల మేర ఈ బుల్లెట్ ట్రైన్ కారిడార్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. భూసేకరణ వంటి అడ్డంకులు దాటుకుని పనులు ఊపందుకున్నాయని, గుజరాత్‌లోని సూరత్ - బిలిమోరా మధ్య మొదటి విడత బుల్లెట్ రైలు సర్వీసులను 2027 ఆగస్టు 15 నాటికి పక్కాగా ప్రారంభిస్తామని విదేశాంగ శాఖ వెల్లడించింది. అలాగే, జపాన్ అందిస్తున్న సరికొత్త ఈ10 సిరీస్ బుల్లెట్ రైళ్లు ప్రస్తుతం ఇంకా తయారీ దశలోనే ఉన్నాయని, అవి 2030 ప్రారంభంలో భారత్‌కు అందుతాయని స్పష్టం చేసింది. అప్పటివరకు భారత్‌లోనే స్వదేశీ సాంకేతికతతో రైళ్లను సిద్ధం చేసేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది.

## 'ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క'

తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది" అని హెచ్చరించారు. "ఇప్పటి వరకు ఒక లెక్క. ఇక నుంచి మరో లెక్క. కాంగ్రెస్ ప్రభుత్వానికి యువతే తగిన గుణపాఠం చెబుతుంది. ప్రజలు, నిరుద్యోగ యువత ఈ అవమానాలను ఎప్పటికీ మర్చిపోరు" అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్‌నగర్‌లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కనపెట్టి జేబులు నింపుకోవడం పైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు 70 వేల ఉద్యోగాలు నిజంగానే ఇచ్చి ఉంటే.. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లతో సహా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి జై కొడతానని ప్రకటించారు. ఈ సభ కాంగ్రెస్ చేసిన 'మహాద్రోహాన్ని' యువతకు గుర్తు చేసేందుకేనని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసులు దాడులు చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్లకే ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఒక మంత్రి ఒక మాట, మరో మంత్రి మరో మాట చెబుతూ ఉద్యోగాల విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూములు, ఇసుక లూటీ జరుగుతోందని, ప్రజలు హామీల గురించి ప్రశ్నిస్తే వారిని అవమానిస్తున్నారని విమర్శించారు.

## మహిళను వివస్త్రను చేసి దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ

గుంటూరులో ఒక మహిళను వివస్త్రను చేసి, టీడీపీ నాయకుడు దాడికి పాల్పడిన ఘటన మానవత్వానికే మచ్చ అని, రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణ ఎంత ఘోరంగా విఫలమైందో చెప్పడానికి ఇది నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ దారుణానికి చంద్రబాబు ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని ఆయన విమర్శించారు. ఈ ఘటన బుధవారమే జరిగినా, మూడు రోజులపాటు దానిని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని, చివరకు ఆ వీడియోలు సోషల్ మీడియాలో బయటకు వచ్చి రాష్ట్ర ప్రజలంతా ఈ పరిపాలనను అసహ్యించుకున్న తర్వాతే ప్రభుత్వం స్పందించిందని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పుడు తానేదో గొప్పగా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు హడావుడి చేయడం మరింత సిగ్గుచేటని అన్నారు. ఆ వీడియోలను కప్పిపుచ్చడంపై చూపిన శ్రద్ధను నిందితులను పట్టుకోవడంపై చూపలేదని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తనపై తొలిసారి దాడి జరిగిన వెంటనే బాధితురాలు పోలీసులను ఆశ్రయించినప్పుడు వారు స్పందించి ఉంటే, ఆ తర్వాత ఇంతటి ఘోరం జరిగేది కాదు కదా అని ప్రశ్నించారు. ఆమె ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకుని ఉంటే ఈ దారుణం జరిగేదా? అని నిలదీశారు. ఫిర్యాదు చేసిన మహిళకు రక్షణ కల్పించకుండా మౌనం వహించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. "అసలు పోలీస్ స్టేషన్లు ఉన్నది ఎందుకు? బాధితుల ఫిర్యాదులను స్వీకరించడానికా? లేక అధికార పార్టీ నాయకులు ఏం చెబితే అది చేయడానికా? బాధితురాలికి అండగా నిలవకపోగా, పంచాయితీలు చేయడానికి ప్రయత్నిస్తారా? వీడియోలు బయటకు వస్తేనే చట్టం మేల్కొంటుందా? బాధితురాలి ఫిర్యాదుకు విలువ లేదా? నేరం జరుగుతున్నప్పుడు స్పందించకుండా, ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికిన తర్వాత చర్యల పేరుతో నాటకాలు ఆడటం ఏ రకమైన పోలీసింగ్? రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులపై ఈ చంద్రబాబు ప్రభుత్వం కావాలనే దాడులను ప్రోత్సహించింది. ఆ అరాచకాలను కప్పిపుచ్చడానికి పోలీసు వ్యవస్థను ఒక రాజకీయ ఆయుధంగా మార్చుకుంది. చట్టాన్ని అధికార పార్టీకి చుట్టంగా, ప్రతిపక్షాలపై వేధింపులకు, అక్రమ కేసులకు ఒక సాధనంగా మార్చి రాష్ట్రాన్ని జంగిల్‌రాజ్‌గా దిగజార్చింది" అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## శ్రీశైల దేవస్థానం,లో విరామ దర్శనంలో మార్పులు



**శ్రీశైలం జులై 18 వార్త సాక్ష్యం**

శ్రీశైలక్షేత్రాన్ని దర్శించే భక్తులరద్దీ రోజురోజుకు అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య భక్తుల సౌకర్యార్థం శని, ఆది, సోమవారాలలో విరామ దర్శన విధానంలో మార్పులు చేసినట్లుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు కార్య నిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు సంయుక్తంగా శనివారం తెలియ జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శని,ఆది,సోమవారాలలో ఉదయం వేళలలో మనమిత్ర వాట్సప్, ఆన్‌లైన్ ద్వారా స్పర్శదర్శనం టికెట్లను ముందస్తుగా పొందిన భక్తులకు మాత్రమే స్పర్శదర్శనం కల్పించబడుతుందన్నారు. అదేవిధంగా ప్రముఖులు స్వయంగా విచ్చేసినప్పుడు మాత్రమే ఉదయం వేళలలో ప్రాధాన్యతను బట్టి ప్రముఖులకు ఈ స్పర్శదర్శనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రముఖులు అందజేసే సిఫారసు లేఖలపై వచ్చే భక్తులకు అవకాశాన్ని బట్టి రాత్రివేళలలో అనగా రాత్రి గం.9.00ల నుంచి మాత్రమే స్పర్శదర్శనానికి వీలు కల్పించడం, జరుగుతుందన్నరు సిఫారసు లేఖలపై వచ్చే భక్తులకు ఉదయం వేళలలో స్పర్శదర్శనానికి అవకాశం ఉండదన్నారు. ఈ మార్పుల వల్ల సర్వదర్శనం క్యూలైన్లలోని ( ఉచిత దర్శనం క్యూలైన్ ) సాధారణ భక్తులు శీఘ్ర, అతిశీఘ్ర దర్శన భక్తులు అధిక సమయం వేచివుండకుండా స్వామిఅమ్మవార్లను మరింత సులభతరంగా దర్శించుకునే అవకాశం కలుగుతుందన్నారు. భక్తులు ఈ మార్పులు గమనించి దేవస్థానానికి సహకరించాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## శ్రీశైల ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం జూలై 18 వార్త సాక్ష్యం**

శ్రీశైల పుణ్యక్షేత్రం లో నిర్వహిస్తున్న ధర్మపథంలో అర్చనా నృత్యనికేతన్, హైదరాబాదు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు శనివారం ఆలయ ప్రాంగణంలో అధికారులు చేపట్టారు ముందుగా ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో గణేశ పంచరత్నం, శివపంచాక్షరి, తాండవ నృత్యకరి, భో..శంభో, నమశ్శివాయతనే, శివపార్వతుల తాండవం తదితర గీతాలకు అర్చన, కౌసల్య, సహస్రసింధు, ప్రవళ్ళిక, చైత్ర, చందన, వైష్ణవి, తేజస్విని, నృత్యప్రదర్శన ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడు తున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు.



## ముందస్తు నంద్యాల పార్లమెంటు టీడీపీ ఇంచార్జీ మండ్ర శివానందా రెడ్డి జన్మదిన వేడుకలు





-మానవత వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమాలు
-బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే ప్రజా నాయకుడు
-వృద్ధులకు అన్నం పెట్టడం మంచి సేవా కార్యక్రమం
-పాములపాడు ఎస్ఐ తిరుపాలు
-జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు

**ఆత్మకూరు జులై 18 వార్త సాక్ష్యం**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతూ ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం జిల్లా స్థాయిలో కీలకమైన రాజకీయాలు చేస్తూ ప్రజాబి మానం ఉన్న నంద్యాల పార్లమెంటు టిడిపి పార్టీ ఇంచార్జి మాండ్రా శివానందరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం ఆత్మకూరు మండల పరిధిలోని ఎస్ ఆర్ బి సి కాలనీలో మానవత వృద్ధాశ్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాములపాడు ఎస్ఐ తిరుపాలు వృద్ధులకు అన్నదానం పంపిణీ చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ సంద ర్భంగా డీవీఎంసీ మెంబర్ లింగాల నాగరాజు మాట్లాడుతూ శివానందా రెడ్డి నందికొట్కూరు నియోజక వర్గంలో అభివృద్ధి కోసం పాటుపడే వారని, నియోజక వర్గ ప్రజలు శ్రేయస్సు కోరుకూని నీళ్లు, కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నందికొట్కూర్ ను నందనవనంగా మారుస్తున్న ఆయన మంచి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, భవిష్యత్తులో పార్టీ పదవులు మరిన్ని అలంకరించి ప్రజలకు సేవచేయాలని నియోజక ప్రజలు నిండుమ నసుతో ఆయనను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాములపాడు మండల తెలుగు యువత అధ్యక్షుడు రుద్రవరం కరీంబాష, టీడీపీ నాయకులు, కాటేపోగు నాగ సురేష్, తెలుగుయువత మండల ఉపాధ్యక్షుడు విక్రమ్ గౌడ్, మిట్టకందాల నాయకులు లింగాల శివరాముడు, లింగాల అబ్రహం, శివ రాజు,లింగాల దేవ, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల నియోజకవర్గంలో- ప్రతిష్టాత్మకంగా 'జగన్ 2.0' సూపర్ యాప్ ఆవిష్కరణ! -వైసీపీ





**నంద్యాల జులై 18 వార్త సాక్ష్యం**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాఅభిప్రాయాలకు, సమస్యల పరిష్కారానికి, ప్రజల గొంతుకగా సరికొత్తగా 'జగన్ 2.0' సూపర్ యాప్ను లాంచ్ చేసి విప్లవానికి నాంది పలికింది . వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'జగన్ 2.0 సూపర్ యాప్'ను శనివారం నంద్యాల నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ఆధ్వర్యంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి,నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనా రాయణ రెడ్డి, స్టేట్ సిఇసి మెంబర్స్ దేశం సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, స్టేట్ మహిళా విభాగం సెక్రటరీ శశి కళ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ముఖ్య నేతలు జగనన్న 2.0 సూపర్ యాప్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ముఖ్య నేతలు మాట్లాడుతూ...వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరిని ఒకే తాటిపైకి తెచ్చేందుకు, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో, ముఖ్య నేతలతో నేరుగా అనుసంధానం చేసేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొ న్నారు క్షేత్రస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకత్వం వరకు అందరూ ఒకే డిజిటల్ వేదికపైకి వచ్చేలా ఈ యాప్‌ను అత్యంత అధునాతన సాంకేతికతతో రూపొందించారని తెలిపారు. ప్రధా నంగా కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రాజకీయ వేధింపులపై నేరుగా పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసేందుకు ఇందులో 'డిజిటల్ డైరీ' సదుపాయాన్ని కల్పించారని వెల్లడించారు. పార్టీ అధికారిక ప్రకటనలు, ప్రెస్ మీట్లు, పర్యటనలు, లైవ్ అప్‌డేట్స్ అన్నీ ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్కరికీ తక్షణమే అందుబాటులోకి వస్తాయని నేతలు వివరించారు. వైసీపీ అఫిషియల్ ఫేస్ బుక్, ఇంస్టా గ్రాం అక్కౌంట్స్ కూటమి నేతలు బ్లాక్ చేయించారని పేర్కొన్నారు. లక్షలాది సబ్ స్క్రిబర్లను కోల్పోవల్సి వచ్చిందన్నారు. సోషల్ మీడియాలో పార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు, వైఎస్సార్సీపీ డిజిటల్ సైనికులుగా మారేందుకు ఈ యాప్ ఒక అద్భుతమైన ఆయుధమని శ్రేణులకు పిలుపునిచ్చారు. వైఎ స్సార్సీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ప్రతి ఒక్కరూ గూగుల్ ప్లే స్టోర్ నుండి 'జగన్ 2.0' యాప్‌ను వెంటనే డౌన్‌లోడ్ చేసుకుని, సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ నాయకులు పిలుపునిచ్చారు., కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, జిల్లా వైసీపీ క్రిష్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడురసూల్ ఆజాద్, జిల్లా వైసీపీ మున్సిపల్ అధ్యక్షుడు టైలర్ శివ,జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అమృతరాజ్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్,వైసీపీ జిల్లా సెక్రెటరీ దేవనగర్ బాషా, గన్ని కరీం, వైసిపి లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, నంద్యాల అసెంబ్లీ క్రిష్టియన్ మైనార్టీ అధ్యక్షుడు మనోజ్, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ కౌన్సిలర్స్ ఆరిఫ్ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, కలాం భాష, షాదిక్ భాష, మెస చంద్రశేఖర్, చింత శ్రీనివాసులు, సుబ్బారాయుడు, వైసిపి నాయకులు సాయిరాం రెడ్డి, శ్రీరాములు, భాస్కర్ రెడ్డి, రహంతుల్లా, కాలువ నాగరాజు, పైలెట్, రమేష్, ఎర్రన్న, మగ్గం రఫీ, బ్రహ్మయ్య, తిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రామాపురంగ్రామంలోఊట చేరివే స్మశానం వర్షాకాలంలో శవాలను పూడ్చేది ఎట్లా

-అధికారులు కొంచెం చెప్పండి కేవీపీస్ సీఐటీయూ కౌలు రైతు లాసంఘం

**ఆత్మకూరు జులై 18 వార్త సాక్ష్యం**

మండల పరిధిలోని కొత్త రామాపురం గ్రామంలో నేటికీ దళితులకు స్మశానం లేదు గ్రామంలో ఊటచేరివే స్మశానానికి దిక్కు వర్షాకాలంలో శవాలను ఎట్లా పూడ్చాలి కొంచెం చెప్పండి ప్లీజ్ అని అధికారులను ప్రశ్నిస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్ కెవిపిఎస్ జిల్లా నాయకులు మునిపాటి చిన్న మరెన్న లు శనివారం కొత్త రామపురం గ్రామంలో దాదాపుగా 100 కుటుంబాలు దళిత కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి ఆ గ్రామానికి నేటికీ స్మశాన స్థలం లేదు ఊట చేరువే దిక్కు వర్షాకాలంలో కాలువ గట్లు రోడ్డు పక్కన శవాలను పూడ్చుకునే పరిస్థితి ఉంది .ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అధికారులు కొత్త రామాపురం గ్రామానికి జీవో నెంబర్ 12 35 ప్రకారం 2 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక మంది దళిత కుటుంబాలకు సెంటు స్థలం కూడా లేకుండా జీవనం సాగిస్తున్నారు భూమిలేని నిరుపేదలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూ పంపిణీ చేయాలన్నారు స్వాతంత్రం అనంతరము కొంతవరకు మార్పు వచ్చిన అనేక గ్రామాల్లో స్మశాన స్థలాలు లేక దళితులు చాలా ఇబ్బందులు పడుతున్నారు .పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేయడంలో పాలక ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయి. ఎన్నికల అప్పుడు మాత్రమే దళితులు దళిత సంక్షేమము దళిత గ్రామాల అభివృద్ధి పాలకులకు గుర్తొస్తున్నాయి . ఎన్నికల అయిపోయిన తర్వాత దళితవాడలు నిర్లక్ష్యానికి గురి అవుతు న్నాయి. అనేక గ్రామాలలో అంతర్గత రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల ఇంటి ముందరే నీటి గుంతలు,ఏర్పడి రోగాల బారిన పడే పరిస్థితి ఉంది దళిత కాలనీలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో ఉన్న వివక్షతను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి. దళితులు మరణిస్తే వారిని గౌరవప్రదంగా పూడ్చ డానికి స్మశానాలు కూడా లేని దళిత పేటలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి . బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించకూడదని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది మతం మారిన వివక్షిత అలాగే కొనసాగుతుంది .దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి కనీసమైన స్పందన లేదు .దళితులు తీవ్రమైన ఆందోళన ఉన్నారు రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక మత ప్రాంతా లింగ సమస్యలతో పాటు స్మశానల సమస్యలు కాలనీలలో మౌలిక సమస్యలు విద్య వైద్యం వంటి ఉపాధి సమస్యలు అనేకం దళితులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకోవాలి కులాంతర వివాహాలు వివాహాలు రక్షణ చట్టం తీసుకురావాలి మతం పేరుతో వేధింపులు ఆపాలి ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తూ పెత్తందారులో కొమ్ముకాస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి దళితపేటలో మూసివేసిన ప్రాథమిక పాఠశాలలో పునరుద్ధరించాలి పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల స్కాలర్షిప్ లు పెంచాలి పిల్లల



ఆరోగ్య బాధ్యత తీసుకోవాలి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్మెంటు నిధులను విడుదల చేయాలి దళిత మహిళలను కించపరుస్తూ మాట్లాడే అహంకార భాషను అరికట్టాలి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలి దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలి దళిత సమస్య ఒక కులానికి మాత్రమే సంబంధించినది కాదు అదొక సామాజిక సమస్య అనాగరిక వ్యవస్థ విశేషం సామాజిక న్యాయాన్ని అభివృద్ధిని కాక్షిం చేవారు ఏ కులమైన ప్రతి ఒక్కరు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి సామాజిక శంఖారావం జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్త రామపురం గ్రామ దళితు లు. పి వెంకటరమణ, ఎస్ జైపాల్, రాజారావు, పెద్దిరాజు డి రమేష్, ఎస్ రాజేష్ జి శీను కే స్వాములు, వెంకటేశ్వరరావు, కే రాముడు, పి జయన్న, పి నాగేశ్వరరావు, పి పకీరయ్య, ఏ సామన్న, జి పాపిరాజు పి మల్లికార్జున, ఎస్ వెంకటేశ్ కే.,సంజీ రాజు తదితరులు పాల్గొన్నారు. అభివందనంతో పి సుధాకర్ ఏపీ కౌలు రైతుల సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
ఆదివారం 19 జూలై, 2026

# శ్రీపతిరావు పేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

ఆత్మకూరు జులై 18 వార్త సాక్ష్యం

గతంలో కులం పేరు చెప్పుకునేందుకే సిగ్గుపడే మా మాదిగజాతి నేడు పేరు పక్కన కులం పేరు పెట్టుకునేస్థాయికి సగర్వంగా ఎదిగిందని ముఖ్య అతిథులు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు భాషల పోగుల దరగయ్య మాదిగ అన్నారు. శనివారం మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ మాదిగ సూచనల మేరకు ఎంఆర్పీఎస్ 32వ.అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంఎస్పి జిల్లా నాయకులు కాటపోగు నాగయ్య మాదిగ, ఎమ్మెస్పి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాష పోగుల చిన్న వెంకటరమణ మాదిగ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఏర్పాట్లు చేసిన సమావేశం మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన కోసం ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ 32 ఏళ్లు పూర్తిచేసుకుందని మాదిగలను ఏకతాటిపై నడిపిన తమ నేత మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిరావుపేట గ్రామం



ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహిళ గ్రామ సంఘ నాయకులు ఎంఎస్పి గౌరవ అధ్యక్షులు రాముడు మాదిగ, నాగరాజు మాదిగ, ఈశ్వరయ్య మాదిగ, శివరాజు మాదిగ, రమేష్మాదిగ రాజేష్ మాదిగ రమేష్ మాదిగ శ్రీను మాదిగ, శ్రీను మాదిగ, నాగ లక్ష్మమ్మ మాదిగ మహిళా అధ్యక్షురాలు, లక్ష్మి మాదిగ, మరియమ్మ మాదిగ, పుల్లమ్మ మాదిగ, రాధిక మాదిగ,సావిత్రి మాదిగ,భూషమ్మ మాదిగ , లక్ష్మీదేవి మాదిగ , రాణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో- పదోన్నతి పొందిన అధ్యాపకులకు ఘన సన్మానం





-తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ సుజాత, సివిక్స్ నరేష్

-కళాశాల విద్యార్థులకు ఉన్నత చదువులు చెప్పిన అధ్యాపకులను గౌరవించుకోవాలి

-కళాశాల ప్రిన్సిపల్ సుంకన్న

ఆత్మకూరు జులై 18 వార్త సాక్ష్యం

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తూ ఫిజిక్స్ అధ్యాపకులు నరేష్ లు పదోన్నతులు పొందడం హర్షించదగ్గ విషయమని ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న తెలిపారు శనివారం పట్టణంలోని కళాశాల ఆవరణం పదోన్నతి పొందిన అధ్యాపకులను పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు అధ్యాపకులను గౌరవించుకునే విధంగా ముందుండాలని తెలియజేశారు ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బాటలు వేసే అధ్యాపకుల పట్ల ప్రతి విద్యార్థిని విద్యార్థులు, గౌరవంగా చూసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం సేవలకు-అభినందనీయం-!









-పేద ప్రజలకు ఆపద్బాంధవుడిలా సేవలు

-ఆత్మకూరు ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన మైనార్టీ యువ వ్యాపారవేత

-నిరుపేద కుటుంబాలకు ఆదర్శంగా నిలిచిన ఆకుల సలాం భాష

-మానవత దృక్పథంతో ఆర్థిక సహాయం అందించడమే తమ ఆశయం

-నిరుపేద వివాహ వేడుకలు, అగ్ని ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు భరోసా

-మంచితనానికి మారుపేరు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం భాష

ఆత్మకూరు జులై 18 వార్త సాక్ష్యం

ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు అండగా నేను ఉన్నాను అంటూ పేద ప్రజలకు భరోసా భరోసా కల్పిస్తూ ఏ ప్రమాదం వచ్చిన వెంటనే స్పందిస్తూ సేవా మార్గంతో ముందుకు వెళ్తున్న ఆత్మకూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం భాష సేవపై పాఠకులకు ప్రత్యేక కథనం.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో నివాసం ఉంటున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం భాష నిరుపేదలకు అండగా ఉంటూ ఆపదలో ఉన్న పేదవారికి ఎప్పటికప్పుడు ఆర్థిక సహాయం అందిస్తున్నారు ఈ నేపథ్యంలోనే అగ్ని ప్రమాదాలు, వివాహ



వేడుకలకు, చదువుకున్న విద్యార్థులకు చేయూత, భారీ వర్షాలతో నీటిముంపు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ తో పాటు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోలె ని కుటుంబాలకు నగదు ఆర్థిక సహాయం అందించడం తమ ఆశయం ఆపద్బాంధవుడిగా ఉంటూ ప్రజాసేవ కోసం పాటుపడుతున్న ఆకుల సలాం భాష సేవలు ఆత్మకూరు ప్రాంతంలో మైనార్టీ యువ సామాజిక వేతగా ముందుకు వెళుతున్న నేపథ్యంలో నిరుపేద కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ఆకలి కేకలు, తీరుస్తున్న ఆకుల సలాం భాషలు ప్రజల మన్నలతో హర్షనిశలుగా మానవత దృక్పథంతో సేవా మార్గంలో ముందుకు వెళుతున్న ఆకుల సలాం భాషకు రోజురోజుకు నిరుపేద ప్రజల ఆదరణ పెరుగుతుంది మంచితనానికి మారుపేరుగా నిలిచిన ఆకుల సలాం భాష సేవలు అభినంద నీయంగా ఆత్మకూరు ప్రాంతంలో నెలకొన్నాయి నేటి యువతరానికి సమాజసేవకు పాటుపడుతున్న ఆకుల సలాం భాష సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# పేదలకు వరం సీఎం సహాయనిధి

-శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



ఆత్మకూరు జూలై 18 వార్త సాక్ష్యం

పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. శనివారం వేల్పనూరు నందు నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 36 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందుతుందని అన్నారు. నియోజకవర్గస్థాయిలో పేద ప్రజల క్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముందుంటుందని వివరించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటా

-శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



ఆత్మకూరు జూలై 18 వార్త సాక్ష్యం

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన ఆత్మకూరు మండలం ఎస్. ఎన్ తాండా గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వేముల మనేష్ కుటుంబానికి అండగా ఉంటామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. శనివారం వేల్పనూరు నందు మనేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గార్లతో సహకారంతో మంజూరైన రూ.5 లక్షల భీమా సొమ్మును భార్య వేముల రోజా కు అందజేశారు. కార్యకర్తల మరణం పార్టీకి తీరనిలోటు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి హామీ ఇచ్చారు.

# యుద్ధ ప్రతిపాదికగా విద్యుత్ పనులు

-విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు సర్పంచ్



ముధోల్: 18జూలై(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామంలో ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ కలెక్షన్లపై ఇటీవల సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో శనివారం విద్యుత్ ఏఈ శ్రీకాంత్ ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రతిపాదికగా గ్రామంలో పనులను చేపట్టారు. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల పరిశీలించి వాటిని త్వరలో కంచె ఏర్పాటుచేసి శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. అదేవిధంగా విద్యుత్ కనెక్షన్ల పైన ప్రత్యేక డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ గత గ్రామసభలో గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు విద్యుత్ సమస్యలను పరిష్కరించిన ఏఈ శ్రీకాంత్, లైన్ ఇన్స్పెక్టర్ బాసిత్ , శ్రీమన్నారాయణ, మనీష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR


## గూడెం జడ్ పి హెచ్ ఎస్‌లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



జులై 18 వార్త సాక్ష్యం

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం జడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్‌లో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అదనపు కలెక్టర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎంపీకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లా డుతూ...గత కొన్ని సంవత్సరాలుగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస ్తున్నామని తెలిపారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో తమ తాత కాకా వెంకటస్వామి ఈ ట్రస్ట్‌ను స్థాపించారని గుర్తుచేశారు.గూడెం జడ్ పి హెచ్ ఎస్‌లో విద్యార్థులు బెంచీలు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తనను బాధించిందని, త్వరలోనే ఈ పాఠశాలకు అవసరమైన బెంచీలను అందజేస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునే వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రతి విద్యార్థి బాగా చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమం అనంతరం ఎంపీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

**-మీడియాతో ఎంపీ వంశీకృష్ణ వ్యాఖ్యలు**

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, గూడెం జడ్ పి హెచ్ ఎస్ లో స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి వస్తుండగా కొందరు కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయడం బాధాకరమని అన్నారు.రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినప్పటికీ, ప్రజల అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. గతంలో గూడెం ఆలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో కూడా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు.అయితే అలాంటి విషయాలను తాను పట్టించుకోనని, ప్రజల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయడమే తన ఆకాంక్ష అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

## ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళతాం

**-పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ**






జులై 18 వార్త సాక్ష్యం

ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని, ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరపున మంజూరు చేసిన స్కూల్ బ్యాగులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ...పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 150 మంది విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరపున స్కూల్ బ్యాగులను అందించడం జరుగుతుందని,ఈ క్రమంలో 110 మంది విద్యార్థులకు అందించడం జరిగిందని,మిగిలిన వారికి పంపిణీ చేస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు క్రింద కూర్చోకుండా విద్యార్థులకు సరిపడా బెంచీలు అందించేందుకు ట్రస్ట్ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని,ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరపున నీటి సౌకర్యం కల్పించేందుకు బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సెకండ్‌హ్యాండ్ మొబైల్ కొనుగోలు సమయంలో ఆధార్‌తో పాటు పూర్తి వివరాలు నమోదు చేయాలి

**-దొంగిలించిన మొబైల్ ఫోన్ల కొనుగోలు,విక్రయాలపై కఠిన చర్యలు**
**-మొబైల్ దొంగల సమాచారమిసే ప్రశంసాపత్రంతో సత్కారం**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**





జులై 18 వార్త సాక్ష్యం

మొబైల్ షాప్ యజమానులు సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు లేదా ఎక్స్ఛేంజ్ చేసే సమయంలో విక్రయించే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు తో పాటుగా పూర్తి వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మొబైల్ షాప్స్ యజమానులకి సూచించారు.ఈసందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని పలు మొబైల్ షాప్స్ మరియు రిపేర్ షాప్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సందర్భాల్లో దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ అమ్మడానికి లేదా ఎక్స్ఛేంజ్ చేయ డానికి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తు వారి యొక్క ఆధార్ కార్డ్ తో పాటుగా పూర్తి వివరాలు సేకరించాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా లేదా దొంగిలించిన మొబైల్ ఫోన్ల విక్రయానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.మొబైల్ ఫోన్ దొంగలను పట్టించడంలో లేదా వారి ఆచూకీ పోలీసులకు అందించడంలో సహకరించిన మొబైల్ షాప్ యజమానులకు జిల్లా పోలీసుల తరపున ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే సమయంలో సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుంచి తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకో వాలని, తక్కువ ధరకు లభిస్తుందనే ఆశతో దొంగిలిం చబడిన మొబైల్ ఫోన్లను తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,దొంగిలించబడిన మొబైల్ ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మొబైల్ ఫోన్ విక్రయించాలనుకునే వారు సంబంధిత కంపెనీల స్టోర్ లలో ఎక్స్ఛేంజ్ లేదా చట్టబద్ధమైన విక్రయ కేంద్రాల ద్వారానే విక్రయిం చాలని, తెలియని వ్యక్తులకు లేదా అనధికారికంగా కొనుగోలు చేసే షాపులకు విక్రయించవద్దని సూచిం చారు. ఇటువంటి దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.అందరి సహకారంతోనే మొబైల్ ఫోన్స్ రికావరిలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానం,రాష్టంలో వరుసగా మూడవ సంవత్సరం మొదట స్థానంలో నిలవడం జరిగిందని,అందరి సహకారంతోనే నేరాల నియత్రిం చవచ్చని తెలిపారు.ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ( https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.ఎస్పీ వెంట ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్,మొబైల్ షాప్స్ యజమానులు పాల్గొన్నారు.

# బీజేపీలో ఈటల-బండి విభేదాలు ముదురుతున్నాయా..?

**-పరస్పర ఆరోపణలతో రాజకీయ వేడి**
**-రాజీకి హైకమాండ్ ప్రయత్నాలు**

జులై 18 వార్త సాక్ష్యం

తెలంగాణ బీజేపీలో సీనియర్ నేతలు ఈటల రాజేందర్,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మధ్య విభేదాలు మరోసారి బహిర్గతమైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం పార్టీలో చర్చనీ యాంశంగా మారింది.తన హుజూరాబాద్ నియోజక వర్గంలో బండి సంజయ్ పెత్తనం చెలాయిస్తున్నారని ఈటల రాజేందర్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమా చారం. రాష్ట్ర వ్యాప్తంగా తనను తిరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని,తన అనుచరులకు పార్టీ పదవులు రాకుండాబండి సంజయ్ అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించినట్లు తెలుస్తోంది. తనకు రావాల్సిన కీలక పదవులు కూడా దక్కకుండా ప్రయత్నాలు జరుగుతు న్నాయని ఈటల అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.మరోవైపు, తనపై ఈటల రాజేందర్ కావాలనే కుట్ర చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించినట్లు తెలుస్తోంది.తాను రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి కోల్పోవడానికి ఈటల రాజేందరే కారణమని ఆయన పేర్కొన్నట్లు సమాచారం.ఈటలతో పాటు మరో ఎంపీ కూడా తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని అభాసుపాలు చేశారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. ఇద్దరు కీలక నేతల మధ్య నెలకొన్న విభేదాలు మరింత ముదరకుండా ఉండేందుకు బీజేపీ అధిష్ఠానం రంగంలోకి దిగినట్లు సమాచారం. ఇరువర్గాలతో విడివిడిగా చర్చలు జరిపి రాజీ



కుదిర్చేందుకు హైకమాండ్ ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి

**-గ్రామాభివృద్ధిలో శాఖల సమన్వయం కీలకం**
**-పనుల్లో జాప్యానికి తావు లేకుండా చర్యలు**
**-నాణ్యతతో వేగవంతంగా పనులు పూర్తి చేయాలి**
**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

జులై 18 వార్త సాక్ష్యం

శనివారం జిల్లా కేంద్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి చాంబర్‌లో అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,. రాష్ట్ర ప్రభుత్వం కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, గృహ నిర్మాణాలు, రహదారులు, పారిశుద్ధ్యం, పచ్చదనం వంటి అనేక రంగాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజాధనం ఎంతో విలువైనదని, ఆ నిధులతో నిర్మిస్తున్న భవనాలు,



రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు దీర్ఘకాలం ప్రజలకు ఉపయో గపడేలా అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మించా ల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం లేదా నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. గ్రామంలో కొనసాగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి నిర్దిష్ట గడువులు ఉన్నాయని, ఆ గడువులను తప్పనిసరిగా పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని సూచిం చారు. శాఖల మధ్య సమన్వయం లోపించకుండా పరస్పర సహకారంతో పనిచేస్తేనే అభివృద్ధి కార్యక్ర మాలు సకాలంలో పూర్తవుతాయని పేర్కొన్నారు. ఏదైనా సాంకేతిక, పరిపాలనా లేదా ఇతర సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న కలెక్టర్, గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవన పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యా వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదే విధంగా ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, గ్రామ సుందరీకరణ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేసి గ్రామ ప్రజలకు మరింత మెరుగైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులను ఆదేశి ంచారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రమైన గ్రామ నిర్మాణం వంటి అంశాల్లో కూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ తనకు అప్పగించిన పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాల ను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా కొండారెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలపాలని ఆయన అధికా రులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఈవో సీఈవో గోపాల్ నాయక్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోస్ట్ వాంటెడ్ నేరస్థుడు భూష్మి శ్రీకాంత్ నేర సామ్రాజ్యం బట్టబయలు

-యువకులను మభ్యపెట్టి నేరాల వైపు మళ్లించిన కరుడుగట్టిన నేరస్థుడు
-అంతర్‌రాష్ట్ర చోరీ ముఠాలో ఆరుగురు అరెస్ట్,ఇద్దరు పరారీ
-రెండు తెలుగు రాష్ట్రాల్లో 40 చోరీ కేసుల ఛేదన
-రూ.53 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు, వాహనాలు స్వాధీనం

జులై 18 వార్త సాక్ష్యం

రెండు తెలుగు రాష్ట్రాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారిన మోస్ట్ వాంటెడ్ అంతర్‌రాష్ట్ర నేరస్థుడు భూష్మి శ్రీకాంత్ అలియాస్ అమ్మిరాజు నడిపిస్తున్న నేర ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు ఛేదించారు.ఈ ముఠాలోని ఆరుగురు సభ్యులను అరెస్టు చేయగా,మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.నిందితుల నుంచి సుమారు రూ.53 లక్షల విలువైన 260 గ్రాముల బంగారు ఆభరణాలు,5 కిలోల వెండి ఆభరణాలు,రూ.1.50 లక్షల నగదు, రెండు టీవీలు,రెండు సౌండ్‌బార్లు,ఐదు ద్విచక్ర వాహనాలు, ఏడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు దర్యాప్తులో ఇటీవల అరెస్టైన భూష్మి శ్రీకాంత్‌ను విచారించగా అతని నేర కార్యకలాపాలకు సంబంధించిన అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. శ్రీకాంత్ ఇచ్చిన సమాచారం ఆధారంగా తెలంగాణలో 28, ఆంధ్రప్రదేశ్‌లో 12 కేసులు కలిపి మొత్తం 40 చోరీ కేసుల్లో ఈ ముఠా ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం.జితేందర్ రెడ్డి, డి.చంద్రశేఖర్ రెడ్డి,మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ ఆంజనేయులు,మాడ్గులపల్లి ఎస్ఐ సురేశ్ యాదవ్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ విశ్లేషణ, వేలిముద్రల పరిశీలన, నిఘా ఆధారంగా పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, అంజనీపురం,మండేపూడి ప్రాంతాల్లో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా పలు చోరీ కేసులు వెలుగులోకి వచ్చాయి.




-యువకులను నేరస్థులుగా మార్చిన శ్రీకాంత్

దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.భూష్మి శ్రీకాంత్ విజయవాడ,గుంటూరు, పల్నాడు,ప్రకాశం,నల్గొండ తదితర ప్రాంతాల్లో తలదాచుకుంటూ వైన్ షాపుల వద్ద పరిచయమైన యువకులను లక్ష్యంగా చేసుకునేవాడు.మొదట వారికి మద్యం తాగించడం,డబ్బులు ఖర్చు పెట్టడం,వారి వ్యక్తిగత సమస్యలు తెలుసుకుని సహాయం చేస్తున్నట్లు నమ్మకం కల్పించేవాడు.అనంతరం తక్కువ సమయం లో ఎక్కువ డబ్బు సంపాదించే మార్గం చోరీలేనంటూ ప్రలోభపెట్టి వారిని నేరాల వైపు మళ్లించేవాడని పోలీసులు వెల్లడించారు. అంతేకా కుండా తాళాలు ఎలా పగులగొట్టాలి,ఏ ఇళ్లను లక్ష్యంగా ఎంచుకోవాలి, రాత్రి వేళల్లో ఎలా చోరీ చేయాలి, పోలీసుల కదలికలను ఎలా గమనిం చాలి, సీసీటీవీ కెమెరాలను ఎలా తప్పించుకోవాలి, దొంగిలించిన బంగారం,వెండిని ఎక్కడ విక్రయించాలి వంటి అంశాలపై కూడా తన అనుచరులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు విచారణలో తేలింది.

-జైల్లో ఏర్పడిన పరిచయం.. నేరాలకు బీజం

శ్రీకాంత్ మొత్తం తొమ్మిది మంది సభ్యులతో ముఠాను ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో తమ్మిశెట్టి నాగరాజు మినహా మిగతా యువకులకు గతంలో ఎలాంటి నేరచరిత్ర లేదని తెలిపారు. నాగరాజుపై ఆంధ్రప్రదేశ్‌లో పది పైగా కేసులు ఉండటంతో పాటు ఒక దోపిడీ కేసులో ఏడేళ్ల జైలు శిక్ష అనుభవించాడు.రాజమండ్రి సెంట్రల్ జైలులో భూష్మి శ్రీకాంత్‌తో ఏర్పడిన పరిచయం అనంతరం ఇద్దరూ కలిసి నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.

-40 కేసుల్లో ప్రమేయం

ఈ ముఠా ప్రధానంగా రాత్రివేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడేదని పోలీసులు తెలిపారు. మిర్యాలగూడ రూరల్, మిర్యాల




గూడ టౌన్, నల్గొండ, వాడపల్లి, తిప్పర్తి, మాడ్గుల పల్లి, చందూర్, కనగల్, డిండి, నరసరావు పేట, సంతమంగలూరు, ఇబ్రహీంపట్నం, మద్దిపాడు ,ఫిరంగిపురం, సింగరాయకొండ, అద్దంకి, కొల్లిపార, నల్లపాడు, బాపట్ల, పిడుగురాళ్ల,విజయవాడ తదితర ప్రాంతాల్లో జరిగిన మొత్తం 40 ఆస్తి నేరాల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. దర్యాప్తులో భాగంగా 12 వేర్వేరు చోరీ ఘటనల్లో లభించిన వేలిముద్రలు నిందితుల వేలిముద్రలతో సరిపోలగా, పలు ప్రాంతాల్లో సీసీటీవీ దృశ్యాల ఆధారంగా కూడా నిందితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

-పట్టుబడిన నిందితులు

తమ్మిశెట్టి నాగరాజు,అల్లంశెట్టి సాయికిరణ్ అలియాస్ పాండు, సమంతపు వెంకటఅశోక్,ఆలేటి కోటేశ్వ రరావు, సపావత్ నాగకిరణ్ బాబు నాయక్,పిల్లి రాజేష్‌లను అరెస్టు చేయగా,గాడిబోయిన గోపిసాయి, తమ్మంద్ర రమేష్ పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, “నేరస్థుడు ఎంత తెలివిగా వ్యవహరించినా చట్టం నుంచి తప్పించుకోలేడు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన దర్యాప్తు,ప్రజల సహకారంతో ప్రతి నేరస్థుడిని చట్టం ముందు నిలబెడతాం.యువత తప్పుడు ప్రలోభాలకు లోనై నేరాల బాట పట్టకుండా జాగ్రత్తపడాలి” అని సూచించారు.ఈ అంతర్‌రాష్ట్ర చోరీ ముఠాను ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం.జితేందర్ రెడ్డి,డి.చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ ఇన్‌స్పెక్టర్ పీఎన్‌డీ ప్రసాద్, నిడమనూర్ ఎస్ఐ విజయకుమార్,సీసీఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రకటించారు.

# భూముల సర్వే ద్వారా భూ సమస్యల పరిష్కారం

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

జులై 18 వార్త సాక్ష్యం

భూముల సర్వే,రీ సర్వే నిర్వహణ ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న భూముల సర్వే,రీ సర్వే ప్రక్రియపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రెవెన్యూ మ్యాపు లు లేని గ్రామాలకు మ్యాపులు తయారు చేయ డానికి, భూముల హద్దులు శాస్త్రీయంగా గుర్తించ డానికి అధునాతన పరికరాల ద్వారా సర్వే,రీ సర్వే ప్రక్రియను చేపట్టడానికి ప్రభుత్వం కార్యాచరణ



ప్రారంభించిందని పేర్కొన్నారు.ఈ ప్రక్రియలో సర్వేయర్లు, లైసెన్ ల్యాడ్ సర్వేయర్లు బాధ్యతగా పనిచేసి సమయానికి ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో భూముల సమస్యలు, వివాదాల పరిష్కారానికి ఈ సర్వే ప్రక్రియ కీలకమని వివరించారు.ఒక గుంట భూమి మొదలుకొని, ఎకరాల భూముల సర్వేను పకడ్బందీగా, పారదర్శ కంగా సర్వే చేపట్టాలని తెలిపారు. ఇప్పటివరకు పూర్తిచేసిన సర్వే,రీ సర్వే వివరాలు అధికారులను




అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను వేగవంతంగా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులకు, సిబ్బంది కి ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయేమో అని తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కిషోర్ కుమార్, ఎడి ల్యాండ్ సర్వే రికార్డ్ నరసింహ మూర్తి,సర్వేయర్లు,లైసెన్స్ సర్వేయర్లు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

జులై 18 వార్త సాక్ష్యం

రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,వంశీకృష్ణ కు ఘన స్వాగతం పలికి సన్మానించిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు కళావతి,సెక్రటరీ జయప్రద,లైన్స్ క్లబ్ ప్రతినిధులు మల్లికార్జున్,రాజేందర్ తదితరులు,వివిధ ప్రమాదం లో కాళ్లు చేతులు కోల్పోయిన నిరాశ్రయు లకు కృత్రిమ అవయవాలను అందించిన ఎంపీ వంశీకృష్ణ, కళావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్ర మాన్ని చేపట్టిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ధన్యవా దాలు, ఎంపీ వంశీ మాట్లాడు తూ. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ఫెయిల్యూర్ ప్రాజెక్ట్ దివంగత కాకా వెంకటస్వామి డ్రీమ్ ప్రాజెక్టు ప్రాణహిత చేవెళ్ల కాకుండా కమిషన్ల కోసం కల్వకుంట్ల కుటుంబం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. ప్రజల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా ద్వారా వ్యతిరేకత వస్తుంది. కాళేశ్వరం కాదు కూలేశ్వరం అని ప్రజలే వీడియోలు తీసి ప్రజలకు వివరిస్తున్నారు. 8000 మెగావాట్ల విద్యుత్ ను వృధా చేస్తూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని ప్రజలే చెబుతున్నారు. ఒక సంవత్సరం ప్రాజెక్టును మాకు ఇవ్వండి



లోపాలను సరి చేస్తామని చెప్పడంలోనే ఇంకా మిగిలిన కమిషన్ల కోసం ఆశ పడుతున్నారని అర్థమవుతుంది. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు వచ్చేలా ప్రభుత్వ పక్షాన కృషిచేసి గ్రావిటీ ద్వారా నీటి కరువు లేకుండా రైతాంగానికి సాగునీరు అందిస్తాం. అసెంబ్లీకి రాని కేసీఆర్ ఆసుపత్రులకు వచ్చి వెళు తున్నాడు అంటే ప్రజలు అర్థం చేసుకోవాలి, తెలంగాణ లోని నిరుద్యోగుల కోసం వివేక్ వెంకటస్వామి చేస్తున్న కృషిని జీర్ణించుకోలేక కేటీఆర్ ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నారు,25 వేల మంది నిరుద్యోగు లకు ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి కృషి చేస్తున్నారు, తిన్నది అరగక




కేటీఆర్ చేస్తున్న విమర్శలను ఖండిస్తున్నాం, తెలంగాణ యువకులను తప్పుదారి పట్టించవద్దని కేటీఆర్ కు సూచిస్తున్నాం. కేంద్రంలో బిజెపి పార్టీ పేపర్ స్కామ్ చేస్తూ విద్యార్థుల ప్రశ్నాప త్రాలను అమ్ముకొని బ్రతికేందుకు చూస్తుంది,జై శ్రీరామ్ అంటూ అయోధ్య రాముడికి చెందిన సొమ్మును దొంగలించిన బిజెపి నాయకులు ప్రధాని మోడీ ప్రజలకు ఏం సమాధానం చెబుతారు,దేవుడు పేరు చెప్పి రాజకీయాలు చేయడం చాలా తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనను సజావుగా కొనసాగేలా సహకరించండి, కేటీఆర్ కుట్రలు చేస్తే సహించేది లేదు.

## గ్రామాల్లో జరుగుతున్న భూ భారతి భూముల రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా







జులై 18 వార్త సాక్ష్యం

గ్రామాల్లో జరుగుతున్న భూ భారతి భూముల రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రీ-సర్వే పురోగతిపై ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ. భూవివాదాల శాశ్వత పరిష్కారానికి, పారదర్శకమైన భూ రికార్డుల రూపకల్పనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే పనుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. డ్రోన్ సర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్,గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలను,క్షేత్రస్థాయి సమస్యలను ఎప్పటిక ప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగాలన్నారు.క్షేత్రస్థాయిలో రీ-సర్వే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆర్డీఓను,ల్యాండ్ సర్వే ఏడీని ఆదేశించారు. రైతుల నుంచి వచ్చే వినతులు,అభ్యంతరాలను చట్టప్రకారం గడువులోగా పారదర్శకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో సరిహద్దుల గుర్తింపు పక్కాగా జరగాలని,సర్వే రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎక్కడా తప్పులు దొర్లకుండా ల్యాండ్ సర్వే విభాగం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జగదీశ్వర్ రావ్,సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు ప్రభాకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

-ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఈ నెల 20న మంత్రి జూపల్లి సమీక్ష
-నాలుగు జిల్లాల కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో ఉట్నూరులో సమావేశం




జులై 18 వార్త సాక్ష్యం

ఉఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, మద్యనిషేధం & ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నెల 20న ఉట్నూరులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు,వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించ నున్నారు. వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ ప్రణాళికల అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే సమీక్షలో ఆదిలాబాద్,నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, శాఖల సమన్వయం, అత్యవసర కార్యాచరణపై సమగ్రంగా చర్చించ నున్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, మార్క్‌ఫెడ్, సాగునీటి శాఖ,మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ (టీజీఎన్‌పీ డీసీఎల్)అటవీ,పౌర సరఫరాలు,వైద్య ఆరోగ్య,మహిళా-శిశు సంక్షేమ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొని తమ శాఖల సన్నద్ధతపై వివరాలు సమర్పించనున్నారు.

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A9153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# బిజినెస్

## ‘బాస్ స్కామ్’పై జర జాగ్రత్త: సెబీ

న్యూఢిల్లీ:



బాస్ స్కామ్‌పై అప్రమత్తంగా ఉండాలని లిస్టెడ్ కంపెనీలు, తన నియంత్రణ పరిధిలోని సంస్థలను క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ కోరింది. తాము చెప్పిన బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీ చేయాలని కంపెనీల ఎం డీలు, సీఈఓల్లా నటిస్తూ కొందరు కేటుగాళ్లు పంపే ఈ-మెయిల్స్, వాట్సప్, మైక్రోసాఫ్ట్ టీమ్స్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే మెసేజ్‌లను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. క్షుణ్ణంగా చెక్ చేసుకోకుండా వారి మాటలు, మెసేజ్‌లను నమ్మి నిధులు బదిలీ చేస్తే నిండా మునగడం ఖాయమని హెచ్చరించింది. ఇటీవల సైబర్ కేటుగాళ్లు కంపెనీల ఎండీలు, సీఈఓల్లా నటిస్తూ, తాము చెప్పే బ్యాంకు ఖాతాలకు వెంటనే నిధులు బదిలీ చేయాలని ఆయా కంపెనీల ఫైనాన్స్ లేదా అకౌంట్స్ విభాగాల్లోని ఉన్నతాధికారులకు ఈ-మెయిల్స్, వాట్సప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్‌లు పంపిస్తూ నిలువునా దోచేస్తున్నారు. ఒక్కోసారి ఆయా కంపెనీల ఎండీలు, సీఈఓల వాయి?సను సైతం క్లోన్ చేసి ఫోన్ చేసి మరీ బురిడీ కొట్టిస్తున్నారు. ఒకవేళ ఏ కంపెనీ అయినా ఇలా మోసపోతే వెంటనే సైబర్ క్రైమ్స్ పోర్టల్ లేదా 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరింది. బాస్ స్కామ్‌గా పిలిచే ఈ సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సెబీ ఈ హెచ్చరిక చేసింది. డీమ్యాట్’ యూనిట్లకూ స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ సౌలభ్యం: మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) పథకాల యూనిట్ల మదుపరులకు సెబీ మరో శుభవార్త చెప్పింది. డీమ్యాట్ ఖాతాల్లోని సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపీ), సిస్టమాటిక్ ట్రాన్స్‌ఫర్ ప్లాన్ (ఎస్‌టీపీ) యూనిట్లకు కూడా స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించింది. వచ్చే ఏడాది జనవరి 31 లోపు, ఏప్రిల్ 30 లోపు రెండు దశల్లో ఈ మార్పులు అమలు చేయాలని సెబీ కోరింది.

## రూ.2 వేలకుపైగా యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు?- వారికి మినహాయింపు!

ఇంటర్నెట్ డెస్క్:

దేశంలో డిజిటల్ చెల్లింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. రూ.2 వేలకుపైగా జరిగే యూపీఐ(యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేటు ను మళ్లీ అమలు చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇది ఆమోదం పొందితే.. అర్హత ఉన్న లావాదేవీలపై వ్యాపారులు గరిష్ఠంగా 0.5 శాతం వరకు ఎండీఆర్ చెల్లించాల్సి రావచ్చు. దీనిపై వచ్చే నెలలో తుది నిర్ణయం వెలువడే అవకాశాలున్నాయి. అయితే.. చిరు వ్యాపారులకు ఈ ప్రతిపాదనలో ఊరట కలిగించే అవకాశముంది. ఆన్యువల్ టర్నోవర్ రూ.1.5 కోట్ల వరకు ఉన్న వ్యాపారస్థులకు లావాదేవీల విలువ ఎంత ఉన్నను ఎండీఆర్ నుంచి మినహాయింపునివ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ లెక్కన ప్రధానంగా పెద్ద వ్యాపార సంస్థలపైనే ఈ భారం పడే అవకాశముంది.

**-అసలేమిటీ ఎండీఆర్?**

డిజిటల్ చెల్లింపులను స్వీకరించేందుకు వ్యాపారస్థులు బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలకు చెల్లించే రుసుమే ఎండీఆర్. ప్రతి డిజిటల్ లావాదేవీలో కొంత శాతాన్ని ఇలా వసూలు చేస్తారు. చెల్లింపుల ప్రాసెసింగ్, సెటిల్‌మెంట్, సాంకేతిక నిర్వహణ, భద్రత వంటి ఖర్చులను భర్తీ చేసేందుకు ఇది ఉపయోగపడుతుంది. అయితే.. యూజర్ల నుంచి నేరుగా ఈ రుసుమును వసూలు చేయరు. కొన్ని సందర్భాల్లో ఈ సొమ్మును వస్తువుల ధరల్లోనే పరోక్షంగా వసూలు చేస్తుంటారు.




## రిలయన్స్ రికార్డు ఆదాయం

ముంబై:

మార్కెట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) శుక్రవారం విడుదల చేసిన ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాలను మించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికానికి (క్యూ1) ఆర్ఐఎల్ రూ.20, 946 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇదే కాలానికి నమోదైన రూ.26,994 కోట్ల లాభంతో పోలిస్తే 22 శాతం తగ్గింది. అయితే, ఏషియన్ పెయింట్స్‌లో తమ వాటా విక్రయం ద్వారా 2025-26 క్యూ1లో రూ.8, 924 కోట్ల ఏకకాల లాభం సమకూరిందని, అందుకే ఈ క్యూ1 లాభాన్ని వార్షిక ప్రాతిపదికన పోలిస్తే భారీగా తగ్గినట్లు కనిపిస్తోందని రిలయన్స్ పేర్కొంది. ఏకకాల లాభాన్ని మినహాయిస్తే వార్షిక ప్రాతిపదికన ఈ క్యూ1 లాభంలో దాదాపు 16 శాతం వృద్ధి నమోదయ్యేది. అలాగే, మార్చితో ముగిసిన త్రైమాసికంలో నమోదైన రూ. 16,971 కోట్ల లాభంతో పోలిస్తే మాత్రం 23.42 శాతం వృద్ధి నమోదైంది. ఈ క్యూ1లో ఆర్ఐఎల్‌కు వ్యాపార కార్యకలాపాల ద్వారా సమకూరిన ఆదాయం వార్షిక ప్రాతిపదికన 25.41 శాతం, త్రైమాసిక ప్రాతిపదికన 4.43 శాతం వృద్ధితో రూ.3,11,850 కోట్లకు చేరుకుంది. కంపెనీ త్రైమాసిక ఆదాయం రూ.3 లక్షల కోట్ల మైలురాయిని దాటడం ఇదే తొలి సారి. కంపెనీ ప్రధాన వ్యాపారమైన ఆయిల్ టు కెమి కల్స్ (ఓ2సీ)తోపాటు టెలికాం, ఆయిల్ అండ్ గ్యాస్, మీడియా వ్యాపార విభాగాలు కూడా మంచి పనితీరును కనబరచడంతో పాటు ఆదాయంలో రెండంకెల వృద్ధిని నమోదు చేయడం ఇందుకు దోహదపడింది. 2025-26 క్యూ1లో కంపెనీ రాబడి రూ.2,48,660 కోట్లుగా నమోదైంది. జూన్ చివరినాటికి రిలయన్స్ నికర రుణభారం రూ.1.23 లక్షల కోట్లుగా ఉంది.




# క్రీడలు

## ఇంగ్లండ్‌తో తుది వన్డేకు భారత్ సిద్ధం- లార్డ్స్ గడ్డపై రికార్డు మారేనా?

స్పోర్ట్స్ డెస్క్:

భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య హోరాహోరీగా సాగుతున్న మూడు మ్యాచుల వన్డే సిరీస్ ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. సిరీస్ విజేత ఎవరో తేల్చే మూడో, చివరి వన్డేకు క్రికెట్ మక్కాగా పేరొందిన లండన్‌లోని చారిత్రాత్మక ‘లార్డ్స్’ మైదానం వేదికగా నిలవనుంది. ఇప్పటికే బర్మింగ్‌హామ్‌లో జరిగిన తొలి వన్డేలో భారత్ ఘనవిజయం సాధించగా, కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ పుంజుకుని విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం సిరీస్ 1-1తో సమం కావడంతో, రేపు లార్డ్స్ వేదికగా జరగనున్న మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారింది.లార్డ్స్ మైదానంలో టీమిండియా వన్డే ట్రాక్ రికార్డు పరిశీలిస్తే మిశ్రమంగా ఉంది. ఇక్కడ భారత్ ఇప్పటివరకు ఆడిన 9 వన్డే మ్యాచ్‌ల్లో కేవలం 3 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించగా 5 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది. మరో మ్యాచ్ టైగా ముగిసింది. ఈ చరిత్రాత్మక వేదికపై ప్రతికూల రికార్డు ఉన్నప్పటికీ ప్రస్తుత ఫామ్ దృష్ట్యా గిల్ సేన సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. 1983 ప్రపంచకప్ చారిత్రాత్మక విజయం, 2002 నాట్‌వెస్ట్ సిరీస్ వంటి చిరస్మరణీయ విజయాలను భారత్.. ఈ లార్డ్స్ గడ్డపైనే సాధించింది. ఈ నేపథ్యంలో భారత జట్టు అదే ఉత్సాహంతో బరిలోకి దిగనుంది. మరి ఈ ప్రతిష్ఠాత్మక పోరులో ‘మెన్ ఇన్ బ్లూ’ పాత రికార్డులను తిరగరాసి సిరీస్ ట్రోఫీని ముద్దాడుతుందో లేదో తెలియాలంటే రేపటి(జులై 19) వరకు ఎదురు చూడాల్సిందే.




## రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ పై కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు




స్పోర్ట్స్ డెస్క్:

టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్నారనే వార్తలు ఊపందుకున్నాయి. లార్డ్స్ వేదికగా జరిగే వన్డేనే రోహిత్ శర్మకు చివరి అంతర్జాతీయ మ్యాచ్ కానుందని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రోహిత్ రిటైర్‌మెంట్ వార్తల పై టీమిండియా దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ స్పందించారు. ఏదో ఒక సమయంలో అందరూ ఆటను వదిలేయాల్సి ఒదేనని, ఎందుకు విచారం అంటూ కపిల్ దేవ్ ప్రశ్నించారు.ఓ జాతీయ మీడియాతో కపిల్ దేవ్ మాట్లాడుతూ.. రోహిత్ శర్మ ఎప్పుడు రిటైర్ అయినా.. దాన్ని ఘనంగా జరుపుకోవాలన్నారు. ఇన్నేళ్లుగా తనదైన ఆటతో క్రికెట్ ప్రియులను రోహిత్ శర్మ అలరించాడన్నారు. ‘అతడి రిటైర్మెంట్ పై వస్తున్న వార్తల్లో నిజం ఎంతో తెలియదు. ఒకవేళ నిజమే అయినా.. మనం సంతోషంగా ఉందాం. ఎందుకు బాధపడాలి?. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో ఆటకు వీడ్కోలు చెప్పాల్సిందే. సునీల్ గావస్కర్, రాహుల్ ద్రావిడ్, అనిల్ కుంబ్లే, సచిన్ వంటి క్రికెటర్లు వెళ్లిపోయారు. ప్రతిఒక్కరూ ఆటను వదలి వెళ్లాల్సిందే’ అని కపిల్ దేవ్ అన్నారు. రోహిత్ ఘనంగా వీడ్కోలు పలుకుతాడని కపిల్ ఆశాభావం వ్యక్తం చేశారు. రోహిత్ శర్మ 2007 జూన్ 23న బెల్‌ఫాస్ట్‌లో ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తన వన్డే అరంగేట్రం చేశాడు. ఇప్పటికే టీ20, టెస్ట్ ఫార్మాట్‌ల నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లండ్ సిరీస్‌లో రోహిత్ పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతుండటంతో, అతని రిటైర్‌మెంట్ గురించిన చర్చలు ఊపందుకున్నాయి.

## జపాన్ ఓపెన్ ఫైనల్: విజయ రహస్యాన్ని రివీల్ చేసిన పీవీ సింధు

ఇంటర్నెట్ డెస్క్:

జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఫైనల్ చేరిన తర్వాత తొలిసారిగా స్పందించింది. తన విజయం వెనుక ఉన్న రహస్యాన్ని వెల్లడించింది. ప్రపంచ స్థాయి ప్లేయర్లతో తలపడేటప్పుడు ప్రతి పాయింట్ కీలకమని.. అదే ఆలోచనతో బరిలోకి దిగానని తెలిపింది. సెమీ ఫైనల్‌లో చైనాకు చెందిన చెన్ యూఫీపై గెలుపొందిన సింధు.. ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం సింధు మాట్లాడింది.‘జపాన్ ఓపెన్ టోర్నీలో ఫైనల్‌కు చేరడం చాలా సంతోషంగా ఉంది. నాకు ప్రతి మ్యాచ్ ఎంతో ముఖ్యమైనదే. ముఖ్యంగా నేటి మ్యాచ్‌లో ఆరంభం నుంచే పూర్తి ఏకాగ్రతతో ఉండాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే అత్యుత్తమ ర్యాంక్ ఉన్న ఆటగాళ్లతో ఆడేటప్పుడు ప్రతి పాయింట్ విలువైనదే. అందుకే తొలి గేమ్ గెలవడం చాలా కీలకంగా మారింది’ అని సింధు వెల్లడించింది.

**-కోచ్ మాటలే ధైర్యాన్నిచ్చాయి..**

తొలి గేమ్‌లో మంచి ఆధిక్యం సాధించిన తర్వాత యూఫీ పుంజుకుని స్కోరును 19-19తో సమం చేసింది. దీంతో తనపై ఒత్తిడి పెరిగిందని సింధు తెలిపింది. ‘నేను ఆధిక్యంలో ఉన్నప్పుడు చెన్ యూఫీ స్కోరును సమం చేసింది. అలాంటి సమయంలో కొన్ని పాయింట్లు కోల్పోతే మనసులో ఎన్నో ఆలోచనలు వస్తాయి. ‘ఇంత మంచి ఆధిక్యం ఎలా కోల్పోయా’ అనే భావన కలుగుతుంది. కానీ నా కోచ్ మాత్రం ‘అది మర్చిపో.. తర్వాతి పాయింట్‌పైనే దృష్టి పెట్టు’ అని పదే పదే చెప్పారు. అదే నాకు ఎంతో ధైర్యాన్నిచ్చింది’ అని వివరించింది.



VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

# పుట్టినరోజున ఫ్యాన్స్‌కు ప్రియాంక ట్రీట్ -'వారణాసి' నుంచి మందాకిని క్రేజీ లుక్!



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ తన 44వ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరి పోయే కానుక ఇచ్చారు. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'వారణాసి' చిత్రం నుంచి ఆమె ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'మందాకిని' అనే పాత్రలో ప్రియాంక చోప్రా ఫెరోషియస్ అవతార్‌లో కనిపించి సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశారు. ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ 'వీక్లీ' ఈ ఫొటోలను ప్రత్యేకంగా పంచుకుంది. ఈ ఫొటోలలో ప్రియాంక పూర్తి నలుపు రంగు దుస్తులలో, ఉంగరాల జుట్టుతో చాలా భిన్నంగా కనిపిస్తున్నారు. ఒక భారీ యాక్షన్ సాంగ్‌లోని స్టిల్స్ ఇవని తెలుస్తోంది. చిత్రంలో ఆమె పోషిస్తున్న 'మందాకిని' పాత్రను "ప్రపంచవ్యాప్తంగా పర్యటించే ఒక ధైర్యవంతురాలు, శక్తిమంతమైన మహిళ. అదే సమయంలో సున్నితమైన భావోద్వేగాలు కలిగి, ప్రేక్షకుల మదిలో చిరకాలం నిలిచిపోయే పాత్ర" అని చిత్ర యూనిట్ వర్గాలు అభివర్ణించాయి. ఆస్కార్ విజేత 'RRR' తర్వాత రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న పూర్తిస్థాయి ఒరిజినల్ ఫీచర్ ఫిల్మ్ 'వారణాసి'. వేల సంవత్సరాల కాలంలో, పురాతన నాగరికతల నుంచి నేటి ఆధునిక యుగం వరకు సాగే ఈ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ కథాంశంతో రూపొందుతోంది. అంటార్కిటికా, ఆఫ్రికా, పవిత్ర నగరం వారణాసి సహా పలు ఖండాలలో ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు సరసన నటిస్తున్నారు. మహేశ్ 'రుద్ర' అనే పాత్రలో కనిపించనున్నారు. అంతేకాకుండా రామాయణ యుద్ధ ఘట్టాలకు సంబంధించిన 20 నిమిషాల సన్నివేశంలో శ్రీరాముడి పాత్రలో కూడా మహేశ్ ద్విపాత్రాభినయం చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకు మారన్ ఈ చిత్రంలో 'కుంభ' అనే ప్రధాన ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. మహేశ్, పృథ్వీరాజ్ పాత్రల మధ్య నలిగిపోయే కీలకమైన పాత్రలో ప్రియాంక కనిపించనుంది. 2019లో వచ్చిన 'ది స్కై ఈజ్ పింక్' తర్వాత ప్రియాంక చోప్రా మళ్లీ భారతీయ థియేటర్లలోకి వస్తున్న సినిమా ఇదే. దాదాపు 14 నెలలుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నానని, ఇది ఒక అద్భుతమైన సాహసయాత్ర అని ప్రియాంక గతంలో తెలిపారు. "ఈ సినిమాలో నేను అద్భుతమైన స్లో-మోషన్ జంప్స్ చాలా చేశాను" అని ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో ఆమె సరదాగా వ్యాఖ్యానించారు. ప్రియాంక ప్రత్యేకంగా కోరడంతో రాజమౌళి ఆమె, మహేశ్ బాబులపై ఒక భారీ డ్యాన్స్ నంబర్‌ను చిత్రీకరించినట్లు సమాచారం. ఇప్పటికే పలు ప్రధాన యాక్షన్ సన్నివేశాలు, ఐమాక్స్ (IMAX) షూటింగ్ షెడ్యూల్స్ పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రియాంక పుట్టినరోజున ఈ లుక్ విడుదల కావడంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 'దేశీ గర్ల్' భారతీయ సినిమాలోకి పవర్‌ఫుల్‌గా పునరాగమనం చేస్తోందని అభిమా నులు సంబరాలు చేసుకుంటున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.





## రష్మిక మందన్న సక్సెస్‌కు అదే కారణం

## బృందా మాస్టర్ ప్రశంసలు

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న అంకితభావమే ఆమె విజయానికి ప్రధాన కారణమని ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ ప్రశంసించారు. ప్రస్తుతం దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న 'మైసా' చిత్రంలోని ఓ పాటకు కొరియోగ్రఫీ చేస్తున్న ఆమె.. రష్మిక పనితీరుపై సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టు చేశారు."రిహార్సల్స్ నుంచి షూటింగ్ వరకు నువ్వు పడిన కష్టం, ప్రిపరేషన్ అద్భుతం. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా. ఇంత క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడే తత్వం ఉన్న హీరోయిన్‌ను చాలా అరుదుగా చూశాను. నేను చెప్పిన ప్రతి కరెక్షన్‌ను చిరునవ్వుతో స్వీకరించి వెంటనే అమలు చేశావు. నొప్పిలో ఉన్నా నీ ఫోకస్ ఏమాత్రం తగ్గదు. ఈ సినిమా కోసం నువ్వు చేసిన శ్రమ ప్రేక్షకులకు తెరపై స్పష్టంగా కనిపిస్తుంది" అంటూ బృందా మాస్టర్ రాసుకొచ్చారు.'మైసా' చిత్రంలో రష్మిక ఓ గోండ్ గిరిజన యువతి పాత్రలో కనిపించనుంది. భావోద్వేగాలతో పాటు శారీరకంగా కూడా సవాల్ విసిరే ఈ పాత్రపై ఇప్పటికే ఆసక్తి పెరిగింది. ఈ సినిమాలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతం జేక్స్ బిజోయ్ అందిస్తుండగా, అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు.

# 'తీర్థరూప తాండేయవారిగే' (అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!

టీవీ సీరియల్స్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్న కొంతమంది, ఆ తరువాత వెండితెరపై కూడా హీరోలుగా అవకాశాలను .. అభిమానులను సంపాదించుకున్నారు. అలాంటి కథానా యకుల జాబితాలో 'నిహార్ ముఖేశ్' కూడా చేరిపోయాడు. తెలుగులో 'గుప్పెడంత మనసు' సీరియల్ లో 'రిషి' పాత్ర ద్వారా పేరు తెచ్చుకున్న కన్నడ నటుడు ముఖేశ్, 'తీర్థరూప తాండేయ వారిగే' సినిమా ద్వారా, వెండితెరకి పరిచయమయ్యాడు. 'అమెజాన్ ప్రైమ్'లో తెలుగులోను ఈ సినిమా అందుబాటులో ఉంది. పృథ్వీ (నిహార్ ముఖేశ్) ఓ ట్రావెల్ వ్లాగర్. మిడిల్ క్లాస్ కుటుంబానికి చెందిన యువకుడు. తల్లితో కలిసి నివసిస్తూ ఉంటాడు. అందమైన .. అనుభూతి ప్రధానమైన ప్రదేశాలకు వెళుతూ, అందుకు సంబంధించిన వీడియోలను పోస్ట్ చేస్తూ ఉంటాడు. జనంలో అతనంటే మంచి క్రేజ్ ఉంటుంది. అయితే అతనికి మాత్రం జీవితం చాలా వెలితిగా ఉంటుంది. అందుకు కారణం, తన చిన్నతనంలోనే తండ్రి శివ శంకర్ (రవీంద్ర విజయ్) ఇల్లొదిలి వెళ్లిపోవడం. ఎక్కడ ఉన్నాడో ఏమైపోయాడో తెలియకపోవడం. తండ్రిలేని కారణంగా స్కూల్ ఏజ్ మొదలు, కాలేజ్ వరకూ పృథ్వీ ఎన్నో అవమానాలను ఎదుర్కొంటాడు. ఇప్పుడు కూడా 'వాక్ మేన్' అతని ఫ్రెండ్స్ అతనిని ఆ విషయంపై హేళనగా మాట్లాడుతూ ఉంటారు. తన తండ్రి ఎందుకు ఇల్లొదిలి వెళ్లిపోయాడనేది అతని ముందున్న పెద్ద ప్రశ్న. ఆయన ఎక్కడ ఉన్నా వెతికి తీసుకురావాలనే ఒక పట్టుదల అతనిలో బలంగా ఉంటాయి. తన తల్లి జానకి (సితార) విశ్వనాథ్ (రాజేశ్ నటరంగ)తో సన్నిహితంగా ఉండటం పృథ్వీకి ఎంతమాత్రం ఇష్టం ఉండదు. తండ్రి ఇల్లొదిలి వెళ్లిపోవడానికి తల్లి ప్రవర్తనయే కారణమని అతను భావిస్తుంటాడు. అందువలన ఆమెతో ముభావంగా ఉంటాడు. అతని ధోరణి జానకిని ఎంతో బాధిస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అతనికి అక్షర (రచన ఇందర్)తో పరిచయమవుతుంది. అది కాస్తా ప్రేమగా మారుతుంది. ఆమె తండ్రి సీనియర్ జర్నలిస్ట్ రవి రామనాథపుర అని తెలుసుకుని పృథ్వీ షాక్ అవుతాడు. తమ ప్రేమ ఫలించడం కష్టమనే నిర్ధారణకు వస్తాడు. ఒకరోజున రవి రామనాథపుర హఠాత్తుగా చనిపోతాడు. తన కోసం ఆయన రాసి పెట్టిన లెటర్ ను అక్షర చదువుతుంది. అప్పుడు ఆమెకి ఒక చేదు నిజం తెలుస్తుంది. అదేమిటి? పృథ్వీ తండ్రి శివశంకర్ కనిపించకుండా పోవడానికీ, రవి రామనాథపురకి మధ్య గల సంబంధం ఏమిటి? వాళ్లిద్దరికీ సంబంధించిన గతంలో ఏం జరుగుతుంది? అది తెలుసుకున్న అక్షర ఏం చేస్తుంది? తన తండ్రి జాడ తెలుసుకోవాలనే పృథ్వీ కోరిక నెరవేరుతుందా? అనేది మిగతా కథ. ప్రతి ఒక్కరి జీవితంలోను తల్లి - తండ్రి ప్రధానమైన పాత్రలను పోషిస్తారు. ఇద్దరిలో ఎవరు లేకపోయినా, అది మరెవరూ భర్తీ చేయలేని ఒక వెలితిగానే ఉంటుంది. పూర్తి ఆనందాన్ని .. సంతోషాన్ని అందకుండా చేస్తుంది. అలా చిన్నతనంలోనే తండ్రి ప్రేమకి దూరమైన హీరో, అందుకు కారణం తల్లి అనుకుని ఆమెకి తాను దూరంగా మసలుకుంటూ ఉంటాడు. అదే ఆలోచన కారణంగా మనసిచ్చిన అమ్మాయిని కూడా దూరం పెట్టాలని నిర్ణయించుకుంటాడు. చివరికి అతనికి తెలిసే నిజం ఏమిటి? అనే ఆసక్తికరమైన అంశం చుట్టూ ఈ కథను అల్లుకుంటూ వెళ్లారు. తన తండ్రిని జాడ తెలుసుకో వడానికి ఆరాటపడుతున్న పృథ్వీకి, అక్షర సాయపడాల నుకుంటుంది. అయితే అసలు పృథ్వీ తండ్రి కనిపిం చకుండా పోవడానికి కారకుడు తన తండ్రి రవి రామనాథపురనే అనే విషయం అక్షరకి తెలియడం ఈ కథలో మరో కీలకమైన అంశంగా కనిపిస్తుంది. ఇక్కడి నుంచి కథ కాస్త ఊపందుకుంటుంది. అది క్లైమాక్స్ వరకూ అలాగే కొనసాగుతూ వెళుతుంది. క్లైమాక్స్ ట్విస్ట్ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. అయితే ఈ కథ చాలా నిదానంగా మొదలవుతుంది. ఫస్టాఫ్ అంతా కూడా చాలా నింపాదిగా సాగుతుంది. హీరోకి తండ్రిలేడనే అసంతృప్తి .. తల్లి పట్ల అసహనం ఉన్నాయనే విషయాన్ని దర్శకుడు సాగదీస్తూ వెళ్లాడు. లవ్ ట్రాక్ అందుబాటులో ఉన్నా పెద్దగా వాడుకోలేదు. ఆ ట్రాక్ కి కాస్త రొమాన్స్ ను జోడించినా, నీరసానికి నిమ్మరసం దొరికినట్టుగా ఉండేది. ఇక హీరో ఎదుగుదలను ఓర్చలేని గ్యాంగ్ ను కూడా కాస్త హైలైట్ చేస్తే బాగుండేది. దీపక్ ఫొటోగ్రఫీ బాగుంది. మేఘాలయ వంటి లొకేషన్స్ ను తెరపై ఆవిష్కరించిన తీరు గొప్పగా ఉంది. జో కోస్టా బాణీలు .. నేపథ్య సంగీతం ఫరవాలేదు. పాటలకి సంబందించినంత వరకూ సాహిత్యాన్ని గురించి గానీ పాడించడం గురించిగాని ఎంతమాత్రం పట్టించుకోలేదనే విషయం అర్థమవుతుంది.



# చిరంజీవికి పెళ్లికార్డు అందించిన బండ్ల గణేశ్- ఫొటోలు ఇవిగో!

ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ తన కుమార్తె జనని వివాహ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి దంప తులను సాదరంగా ఆహ్వానించారు. శనివారం చిరంజీవి నివాసానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన బండ్ల గణేశ్, ఆగస్టు 16న జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కోరుతూ చిరం జీవి, సురేఖ దంపతులకు వివాహ పత్రికను అంద జేశారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా హర్షం వ్యక్తం చేస్తూ ఒక పోస్ట్ చేశారు. "నేను చిత్ర పరిశ్రమలోకి రావడానికి స్ఫూర్తినిచ్చిన అన్నయ్య చిరంజీవి గారి ఆశీస్సులు లభించడం ఎంతో ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. చిరంజీవితో దిగిన ఫొటోలను పంచు కుంటూ అనే హ్యాష్ ట్యాగ్‌ను జతచేశారు. ప్రస్తు తం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారి ంది. బండ్ల గణేశ్ కుమార్తె జనని వివాహం, పశ్చి మ గోదావరి జిల్లాకు చెందిన సూర్యతేజ చిలుకూ రితో జరగనుంది. ఆగస్టు 16న ఉదయం 11:58 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో ఈ పరిణయ మహో త్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే మే నెలలో జరిగిన నిశ్చితార్థం, పసుపు కుంకుమ కార్యక్రమాలకు చిరంజీవి, సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.